నేడు తాండూరులో మంత్రుల పర్యటన

రూ.50కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన

తాండూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త : నేడు తాండూరులో రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శ్రాఖ మంత్రి తన్నీరు హారీష్‌రావు పర్యటించనున్నారు. రూ. 50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గనులు, భూగర్భవనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిలతో కలిసి వివిద అభివృద్ధి పనులకు మంత్రి హారీష్‌రావు చేతుల మీదుగా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. రూ.25కోట్లతో చేపట్టనున్న నర్సింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన, మాతా శిశు ఆసుపత్రిలో షాపింగ్ కాంప్లెక్స్, ట్రాఫిక్ పోలీస్టేషన్, గ్రంథాలయ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం పట్టణంలోని విలియమూన్ గ్రౌండ్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నారు. మంగళవారం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మంత్రి ప్రారంభించనున్న పనులను, సభా ఏర్పాట్లను పరిశీలించారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

గృహాలక్ష్మి పథకం మంజూరు.. ప్రొసిడింగ్స్ పత్రాల పంపిణీ

ఖాళీ స్థలం ఉండి ఇళ్లులేని వారు ధరఖాస్తులు చేసుకోవచ్చు: మంత్రి మల్లారెడ్డి

కలెక్టరేట్ వద్ద గృహలక్ష్మి కింద 12వందల మంది

లబ్ధిదారుల రాకతో జనజాతరగ తలపించిన వైనం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త : గృహలక్ష్మి పథకం మంజూరు (ప్రొసిడింగ్స్) ఉత్తర్వు పత్రాలను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో లబ్ధిదారులతో సమావేశంను ఆయన నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల, మున్సిపాల్టీల, మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గృహలక్ష్మి లబ్ధిదారులు 1200మందికి మంజూరు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు. కలెక్టరేట్ ప్రాంగణంలో గృహలక్ష్మి పథకం మంజూరు పత్రాల పంపిణీ కోసం వందలాదిగ మహిళలు,పలువురు లబ్ధిదారులు విచ్చేయటంతో జనజాతరగ తలపించింది. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం కింద ఇళ్లులేని పేదలకు ఇళ్ల నిర్మాణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయంను రూ.లక్షలు అందిస్తుందని అన్నారు. పేదల కోసం పలు సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సిఎం కెసిఆర్ పేదల కోసం పథకాలు అమలు చేస్తూ ఇళ్లు కట్టి చూడటానికి, పెళ్లి చేసి చూడటానికి

కలెక్టరేట్ వద్ద గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్‌పత్రాలను అందజేసిన మంత్రి మల్లారెడ్డి.పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు

అవకాశాలు ఇస్తున్నారన్నారు. ఇళ్లు కట్టటానికి గృహలక్ష్మి, పెళ్లి చేయటానికి కల్యాణలక్ష్మి,షాదిముబారక్ పథకాలను అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. మహిళలు ప్రసవించినపుడు ఆడపిల్ల,మగపిల్ల వారు పుట్టినా 13వేలు, 12వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. పుట్టిన పిల్లలు ఆరోగ్యంగ ఉండటానికి వివిధ రకాల వస్తువులు కూడ అందిస్తున్నట్లు తెలిపారు. వృద్దులకు,వితంతులకు,ఒంటిరి మహిళలకు ఆసరా ఫింఛన్లు వారికి, అదే విధంగ దివ్యాంగులకు ఫింఛన్లు 4016రూపాయలు అందిస్తున్నట్లు మంత్రి మల్లారెడ్డి తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటానికి గురుకులాల్లో ఇంగ్లీష్ మీడియం చదివే విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగ ఒక్కో విద్యార్థికి ఏడాదికి లక్షా25వేల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. బతుకమ్మ పండుగకు ఆడపడుచులకు చీరల పంపిణీని చేస్తుందన్నారు. ఇళ్లు లేని ఖాళీ స్థలం ఉన్న వారు గృహలక్ష్మి కింద ధరఖాస్తు చేసుకోవాలని ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులకు గృహలక్ష్మి కోసం ధరఖాస్తులు చేసుకోవాలని మంత్రి సూచించారు. బ్యాంకు ఖాతాల్లో లబ్ధిదారులకు రూ.3లక్షలు జమ అవుతాయన్నారు. ఖాళీ స్థలం ఉన్నవారంత ధరఖాస్తులు చేసుకోవాలని మంత్రి మల్లారెడ్డి సూచించారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి ఇఇ జిల్లా అధికారి శ్రీనివాసమూర్తి, సంబంధిత శాఖల అధికారులు, జడ్పీ వైస్‌చైర్మన్ వెంకటేశ, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య,ఎంపిపిలు డి.ఎల్లుబాయిబాబు, వి.హరికమురళీగౌడ్, మరికొందరు ఎంపిపిలు,పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికి పెద్దపీట వేసిన కెసిఆర్

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

గుర్లకుంట తండా చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల్,సెప్టెంబరు 26 ప్రభాతవార్త: ఆర్థికంగా వెనుకబడిన మత్స్యకారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలు అమలు చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కజైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలోని గుర్లకుంట తండా చెరువులో ప్రభుత్వం మంజూరు చేసిన చేప పిల్లలను మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం కెసిఆర్ కులవృత్తులకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ బడ్జెట్‌లో పెద్దపీట వేశారన్నారు. మత్స్యకారులను ఆదుకుని ఆర్థికంగా చేయూతనందించి పరిపుష్టి సాధించేందుకు సొసైటీలను ఏర్పాటు చేశారన్నారు. కడ్తాల్ మండలంలో 6.5 లక్షల చేప పిల్లలను వదిలామన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ కమిటి డైరెక్టర్ లాయక్ అలీ, ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్, సొసైటీ నాయకులు, మండల నాయకులు, అధికారులు ఎడి సుకీర్తి, సత్యనారాయణ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ అందించిన సేవలు మరువలేనివి

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన వీరతత్వం మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ అంబేద్కర్ విగ్రహం మందు మంగళవారం ధీరవనిత చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా రజకసంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించి ఆమె అందించిన సేవలను కొనియాడారు. అంతకు మందు రజక సంఘం భవనంలో వారు ఐలమ్మ జయ ంతిని జరిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, రజకసంఘం నాయకులు నారాయణ, అంజనేయులు, నాగరాజు, ప్రకాష్, విజయ్, రాములు, బాబు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు ప్రక్రియను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

గోకఫస్లాబాద్ గ్రామంలో పత్తి పాలంలో రైతులతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్

దౌల్తాబాద్, సెప్టెంబరు 26 (ప్రభాత వార్త)ః దౌల్తాబాద్ మండల పరిధిలోని గోకఫస్లాబాద్ గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ మంగళవారం పంట నమోదు ప్రక్రియ ను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో రైతులు సాగు చేసిన పంటలను సందర్శించి వరి, పత్తి, కంది పంటల సాగులో సలహాలు, సూచనలు చేశారు. పంటల సాగులో రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని తెలిపారు. మోతాదుకు మించి మందులను పిచికారి చేయడం శ్రేయస్కరం కాదన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య, ఏఈవో వినోద్, ఎంపీటీసీ కేశవరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

వైద్యుల నిర్లక్ష్యంమే కారణమంటూ బాధితుల ఆందోళన

బీసీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి ముందు నిరసన

నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యుడిపై చర్యలు తీసుకోవాలి

ఆసుపత్రి ముందు ఆందోళన చేస్తున్న నేతలు

తాండూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూరులో పాము కాటుతో ఓ వ్యక్తి మృతి చెందాడు. పాముకాటుకు గురైన వ్యక్తిని జిల్లా ఆసుపత్రికి తీసుకువస్తే వైద్యులు సకాలంలో సరైన వైద్యం అందిచలేదంటూ బాధితులు ఆరోపించారు. ఆయన మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బాధితులు ఆందోళనకు దిగారు. బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ ఆద్వర్యంలో బీసీ సంఘం నేతలు, వివిద సంఘాల నాయకులు జిల్లా ఆసుపత్రి ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. వైద్యులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చికిత్స అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యునితో పాటు ఆసుపత్రి సూపరిండెంట్‌ను వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో ఆసుపత్రి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందుకు సంబంధించి బాధితులు, బీసీ సంఘం నేతలు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు పట్టణం ఇందిరానగర్‌కు చెందిన బీసీ సంఘం నాయకులు మతీన్(55) సోమవారం అర్ధరాత్రి పాముకాటుకు గురయ్యాడు. గమనించిన కుటుంబసభ్యులు మతీన్‌ను చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రాథమిక చికిత్స నిర్వహించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. హైదరాబాద్ తరలిస్తుండగా మతీన్ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. అయితే, పాముకాటుకు గురైన మతీన్‌ను జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చిన సమయంలో విధుల్లో వైద్యులు డాక్టర్ సంతోష్‌కుమార్ చికిత్స అందించడంలో నిర్లక్ష్యం చేశాడని బాధితులు ఆరోపిస్తూ మంగళవారం బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్ ఆద్వర్యంలో బీసీ సంఘం నేతలు, వివిధ పార్టీల నాయకులు, మృతుని బంధువులు జిల్లా ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. జిల్లా ఆసుపత్రి బైటాయించి వైద్యులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో ఆసుపత్రి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు జిల్లా ఆసుపత్రి వద్దకు చేరుకొని నేతలతో మాట్లాడారు. మరోవైపు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మూర్తి బాధితుల వద్దకు చేరుకొని మాట్లాడారు. చికిత్స అందించడంలో విధుల్లో ఉన్న వైద్యుల నిర్లక్ష్యం చేయలేదని.. పరిస్థితి విషమంగా ఉంటేనే హైదరాబాద్‌కు రేఫర్ చేయడం జరిగిందని చెప్పుకొచ్చారు. అనంతరం బీసీ సంఘం నేతలు బాధిత కుటుంబసభ్యులతో కలిసి పోలీస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ షుకూర్, ప్రభాకర్‌గౌడ్, మహిళా నేతలు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ గేట్ వద్ద మంత్రి మల్లారెడ్డిని అడ్డుకున్న గ్రామపంచాయతీ వర్కర్స్

ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్.. ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్తానన్న మంత్రి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 26,ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన గృహలక్ష్మి పథకం సమావేశంలో పాల్గొని బయటకు వెళ్తున్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డిని కలెక్టరేట్ బయట గేట్ వద్ద గ్రామపంచాయతీ వర్కర్స్,జెఏసి నాయకులు అడ్డుకుని ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్య లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలను పరిష్కరిస్తామని, సిఎం కెసిఆర్ దృష్టికి తీసువెళ్తామని హామీ ఇవ్వటంతోనే 34రోజుల పాటు చేసిన సమ్మెను తాత్కాలికంగ విరమించామని, అయితే నెలన్నర రోజులు దాటినా ఇంత వరకు గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలు డిమాండ్స్ పరిష్కరించలేదని అన్నారు. దీనికి మంత్రి మల్లారెడ్డి స్పందిస్తూ రాష్ట్రపంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో మాట్లాడుతానని, సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకవెళ్తామని చెప్పినట్లు గ్రామపంచాయతీ వర్కర్స్ నాయకులు, జెఏసి నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుండటంతో మూడు రోజుల పాటు గ్రామపంచాయతీ వర్కర్స్ జెఏసి ఆధ్వర్యం లో నిరసనలు,ధర్నాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దీనిలో సిఐటియు నాయకులు ఉన్నికృష్ణన్,

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి బయటకు వెళ్తున్న మంత్రి మల్లారెడ్డిని గ్రామపంచాయతీ వర్కర్స్ అడ్డుకుని ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసిన నాయకులు,వర్కర్స్,కార్మికులు

ఐఎఫ్‌టియు నాయ కులు పి.శివబాబు, పలువురు గ్రామపం చాయతీ వర్కర్స్ నాయ కులు, కార్మిక నాయకులు, గ్రామపం చాయతీ వర్కర్స్ పాల్గొన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలను,న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

వినాయకుని లడ్డూను రూ.90వేలంలో దక్కించుకున్న మండల బిఆర్ఎస్ నాయకులు

శామీర్‌పేటలోని రెడ్డిబస్తీలో వినాయకుని వద్ద లడ్డూను వేలంలో దక్కించుకున్న మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, పాల్గొన్న భక్తులు

శామీర్‌పేట, సెప్టెంబరు 26, ప్రభాతవార్త : శామీర్‌పేట మండల కేంద్రంలోని రెడ్డి కాలనీ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూను వేలం పాటలో 90వేల రూపాయలకు శామీర్‌పేట మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి దక్కించుకున్నారు. వినాయకుని వద్ద పూజలు చేసి వినాయకుని లడ్డూను వెంకట్‌రెడ్డి పొందారు. ఆ లడ్డూను కుటుంబ సభ్యులతో కలిసి పూజలో పాల్గొని అందుకున్నారు. లడ్డూను వేలం పాటలో తీసుకున్న వంగ వెంకటిరెడ్డిని పలువురు పార్టీ నాయకులు, పలువురు భక్తులు అభినందనలు తెలియజేశారు.

అన్నదానం మహాదానం-అన్నం పరబ్రహ్మ స్వరూపం

కొత్తూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న, అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని కౌన్సిలర్ జాండగూడెం సుదర్శన్‌గౌడ్ తెలిపారు. కొత్తూర్ పురపాలక పరిధిలోని స్టేషన్ రోడ్డులో మహావీర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి 10వ వార్డు కౌన్సిలర్ జాండగూడ కరుణాశ్రీసుదర్శన్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... అన్నదానం కోటి గోవుల దానం ఫలితంతో సమానమైందన్నారు. ఏది లోపించిన బ్రతకగలమని, కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేమన్నారు. దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని చెప్పుతుంటారన్నారు. మనిషి ఆశకు అంతులేదని, అదుపు అంత కాన్న ఉండదని, ఎందుకంటే ఏది దానంగా ఇచ్చిన ఎంత ఇచ్చిన కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్స్ మాదారం నరసింహగౌడ్, అనితశ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ అనురాధకృష్ణగౌడ్, జోగు బాల్‌రాజ్, పులేందర్‌గౌడ్, విష్ణుమూర్తి, అక్కివేనిగూడ రాజు, నరసింహగౌడ్, పరంధాములు, కమ్మరి సాయి, బండి సాయి, బాలు, రవి, యూత్ సభ్యులు రిషిగౌడ్, ప్రణవ్‌గౌడ్, నీలేష్‌గౌడ్, మాదారం చందుగౌడ్, విశాల్‌గౌడ్, రాహుల్, రోహన్, లికిత్, లక్ష్మికాంత ; బన్ని, వంశీ, నవనీత్‌కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

ఐలమ్మ పోరాటం అందరికి స్ఫూర్తి

ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు

ఎస్‌డిఆర్. చాకలి ఐలమ్మకు ఘన నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త) : భూమి, వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించేందుకు చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలు నేటి సమాజం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తాయని పలువురు రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కొనియాడారు. మంగళవారం చాకలి ఐలమ్మ జయంతిని పుస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా జరుపడంతో మొదటగా షాద్‌నగర్ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే ఆంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి గురించి ప్రజలకు వివరించారు. ఆమె చూపిన పౌరుషం తెలంగాణ అస్తిత్వానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. అదేవిధంగా టీపీసీసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సహితం కాంగ్రెస్ పార్టీ నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెత్తందారుల పీడనుంచి బీద, మధ్యతరగతి ప్రజలకు విముక్తి కాల్పించడంలో ఐలమ్మ ఎంతో కృషి చేసిందని అన్నారు. తెలంగాణ వీరవనితగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన కొనియాడారు. అదేవిధంగా బీజేపీ పార్టీ నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, మిథున్‌రెడ్డిలు సహితం ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, వివిధ ప్రజాసంఘాల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్యారంటీ లేని డిక్లరేషన్లతో వ్యారెంటీలేని కాంగ్రెస్

కాంగ్రెస్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్

కడ్తాల్,సెప్టెంబరు 26 ప్రభాతవార్త: తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు, మాటలను నమ్మే పరిస్థితిలో లేరని కడ్తాల్ జడ్పీటిసి దశరథ్‌నాయక్ అన్నారు. మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో స్థానిక నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. 60 సంవత్సరాలు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమి లేదని, తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదల, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ భారాసా పార్టీ అని అన్నారు. తెలంగాణలో ప్రజలు ఇక కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని తెలిసి లేనిపోని హామీలు, ఉచిత గ్యారంటీలతో దొంగ మాటలు చెబుతున్నారని ఎద్దేవా ఏశారు. మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి నాలుగు సంవత్సరాల క్రితం నియోజకవర్గం ప్రజలను వదిలి ముందున్న ఒట్ల పండగకు మళ్లీ తిరిగి రావడం ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో ప్రకటిస్తున్న ఉచిత హామీలు, గ్యారంటీ వరాలు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఎందుకు అమలులో లేవని ధ్వజమెత్తారు. కల్లబొల్లి మాటలు, అమలుకాని హామీలతో ప్రజలను మాయ చేయాలని చూస్తే తెలంగాణ ప్రజలు, ఉద్యమ నాయకులు సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. 2024లో తెలంగాణ గడ్డపై కెసిఆర్ నాయకత్వంలో ముచ్చటగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం, కల్వకుర్తి గడ్డపై జయ పాల్ యాదవ్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, ఆమన్‌గల్, కడ్తాల్ మండలాల పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, సర్పంచ్‌లు లక్ష్మి నరసింహారెడ్డి, కృష్ణయ్య, భారతమ్మ, నరసింహ, సులోచన సాయిలు, ఎంపిటిసి లచ్చిరాంనాయక్,మంజుల చంద్రమౌళి, డైరెక్టర్ నరసింహా, వెంకటేష్, ఉపసర్పంచ్ వినోద్, జలీల్, నాయకులు సాబేర్, శ్రీను, రమేష్, సురేష్, నాగార్జున నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఎఫ్‌సీనగర్‌లో డీసీపీ ఆధ్వర్యంలో హరితహారం

మున్సిపల్ కమిషనర్ సాబేర్‌అలీ

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పచ్చధనం పెంపొందించాలని మున్సిపల్ కమిషనర్ సాబేర్‌అలీ, సీఐ మహేందర్‌రెడ్డిలు పిలుపు నిచ్చారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 2వ వార్డులోని ఎన్ఎఫ్‌సీనగర్ సీ-2 పార్కులో మంగళవారం డవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంకు (డీసీబీ) ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. సంకల్పతర్ (ఎన్‌జీఓ) రాష్ట్ర సమన్వయకర్త ఎల ్.శేఖర్ సహకారంతో డీసీపీ నిర్వహించిన ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని మొక్కలు నాటారు. మున్సిపల్ కమీషనర్ సాబేర్‌అలీ, ఇన్స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి, వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ కొమ్ముగోని రమాదేవి మహిపాల్‌గౌడ్‌తో పాటు డీసీబీ, మున్సిపల్ సిబ్బంది మొక్కలు నాటి నీరు పోశారు. ఈసందర్భంగా స్థానిక కౌన్సిలర్ రమాదేవి విచ్చేసిన వారికి శాలువాలు కప్పి సన్మానించారు. హరితహారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటి సంరక్షించాలని చెట్లు పెంచడం ద్వారా పచ్చధనం, ప్రాణవాయువును అందిస్తాయని పేర్కొన్నారు. డీసీబీ ద్వారా ఇక్కడ మొక్కలు నాటడం అభినందనీయమని, సీ2 పార్కు అభివృద్ధికి మున్సిపల్ నుంచి తగిన నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, డీసీబీ రిజినల్ హెడ్ లక్ష్మినారాయణ, క్లస్టర్ హెడ్ విజయసారధి, ఘట్‌కేసర్ బ్రాంచ్ మేనేజర్ అందెల సంపత్‌కుమార్, హెచ్ఆర్ హెడ్ దిలిఫ్, హరితహారం సూపర్‌వైజర్ శంభుప్రసాద్, మాజీ వార్డుసభ్యులు విమల, శివయ్య, నాయకులు యాదగిరిరావు, విజయ్, శశికల, యాదయ్య, సూర్యకాంత్, సీఆర్‌కె.రాజు, కృష్ణ, గౌరయ్య, సోమయ్య, శరత్‌చంద్ర, సుందర్‌రావు, పురుషోత్తంనాయక్, రామాచారీ, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

150 మంది మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: పారిశుద్య కార్మికులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 12వ వార్డులోని అంబేద్కర్ భవన్‌లో మంగళవారం మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్వచ్ఛతా లీగ్ 2.0లో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలు ప్రారంభించారు. ఈసందర్భంగా సఫాయిమిత్ర సురక్ష సేవియర్‌లో భాగంగా 150 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు. పారిశుద్య పనులు చేసే కార్మికులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, కడుపొల్

హుసెల్లిలో బిసికమ్యూనిటీ భవనాన్ని ప్రారంభిస్తున్న మాణిక్‌రావు

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

సంగారెడ్డి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: న్యాల్‌కల్ మండలంలోని హుసెల్లి, చీకూర్తి గ్రామాల్లో కొత్తగా నిర్మించిన బిసికమ్యూనిటీ, పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు టిఎస్ఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. హుసెల్లిలో 14 లక్షల ఎస్‌డిఎఫ్, సిబిఎఫ్ నిధులతో బిసికమ్యూనిటీ భవనం, చీకూర్తిలో 13లక్షల ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులతో పంచాయతీ భవనాలను నిర్మించగా ఎమ్మెల్యే ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే,చైర్మన్‌లను ఆయా గ్రామ బిఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు పూలబొకేలు అందించి ఘనస్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో హుసెల్లి, చీకూర్తి గ్రామాల సర్పంచ్‌లు సుధారాణి వెంకట్‌రెడ్డి, సరోజిని భూమారెడ్డి, ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, బిఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు రాజేందర్‌రెడ్డి, అడివిరెడ్డి, బస్వరాజ్‌పాటిల్, లింగారెడ్డి, రత్నం, పాండురెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బెర్ల నిరంజన్‌రెడ్డి, మారుతి, సంగారెడ్డి, శేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, అమీర్, మజీద్, పీటర్ రాజు, చంద్రన్న, వీరారెడ్డి, రవి, హనీఫ్, మల్లన్న, బసయ్య, భీమ్‌రావు, ఇస్మాల్‌సాబ్, అనిల్ వినోద్, ఇమ్రాన్, రామకృష్ణా రెడ్డి, గోపాల్‌రెడ్డి, నర్సా రెడ్డి, అశోక్ మహారాజ్, మోహన్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న చింత ప్రభాకర్

సంగారెడ్డి సెప్టెంబరు 26, ప్రభాతవార్త: సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి మంగళవారం సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 5 లక్షల ఎమ్మెల్సీ, 2లక్షల మండల గ్రాంట్ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామం దర్గా అభివృద్ధికి నిధులు మంజూరుచేయాలని వినతి మేరకు సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ కుందేన రాజు, ఎంపిటిసి సభ్యులు సునీతసుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కృపాకుమార్, రైతుబంధు అధ్యక్షులు పట్లోళ్ల అమందేం దర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అరిఫోద్దిన్, సర్పంచ్‌లు, నాయకులు శేఖర్, లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్, నరేష్ గౌడ్, పేట శ్రీనివాస్, శివరామ్, మస్కూరి రాములు, రాజు, యాదగౌడ్, వర్కల రాజు, వెంకటరామిరెడ్డి, నానిగౌడ్, అశోక్, గొల్ల సంగన్న, చోటు మియా, రవి ఆంజనేయులు, గణేష్, కామిల్ భాజా తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యేకు యజమానుల వినతి

మహిపాల్‌రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న ప్లాట్ యాజమానులు

సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: లేఅవుట్ ప్లాట్‌లుగా 1980 లో రిజిస్ట్రర్ అయి, 1982లో వ్యవసాయ భూమి నుంచి నివాస స్థలాలుగా ప్రభుత్వం ఆమోదం పొందిన స్థలంలో హుడా అధికారులు స్థలం తమదని మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారని, తమ భూమి తమకు దక్కేలా చర్యలు తీసుకోవాలని ప్లాట్ యజమానులు మంగళవారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ప్లాట్ యజమానులు మాట్లాడుతూ సదరు భూమి ట్రైటిల్ మా పేరుతోనే ఉందని, హుడా అధికారులు 2014లో కోర్టుకు వెళ్లగా స్థలం హుడాది కాదని తీర్పు ఇచ్చినట్లు గుర్తు చేశారు. 2022లో సైతం మరో మారు కోర్టు ఇదే తీర్పును వెలువరించినట్లు పేర్కొన్నారు. కోర్టు తీర్పును హుడా అధికారులు దిక్కరిస్తూ సదరు స్థలంలో శాశ్వత మొక్కలు నాటేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హుడా అధికారులను ఆపుతూ తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి వినతి పత్రం అందచేసి వినతి చేసినట్లు పేర్కొన్నారు.

రుక్మాపూర్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు విరాళం

సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: న్యాల్‌కల్ మండలం రుక్మాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు బిఆర్ఎస్ మండల మాజీఅధ్యక్షుడు ఎలిచెల్ నర్సింహారెడ్డి మంగళవారం రూ. 50 వేల విరాళాన్ని విగ్రహం ఏర్పాటు కమిటీ బాధ్యులకు అందచేశారు. కార్యక్రమంలో మిర్జాపూర్(ఎన్), టేకూర్ గ్రామాల సర్పంచ్‌లు మల్లారెడ్డి, అమీర్, ముంగి మాజీ సర్పంచ్ అశోక్, రుక్మాపూర్ రైతు కో-ఆర్డినేటర్ రాజు, నాయకులు నర్సింహారెడ్డి, తుకారం, ఎం.యాదగిరి, జి దత్తురెడ్డి, జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా చింత ఆనంద్‌కుమార్

సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా చింత ఆనంద్‌కుమార్‌ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం సదాశివపేలోనిలోని చేనతే కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి సంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డెవలప్‌మెంట్ అధికారి లలిత, ఏఈఓ హేమలత హాజరుకాగా అధ్యక్షులు చింత గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సంఘం అభ్యున్నతికి మగ్గాలు నడిపించేందుకు శిక్షణ ఇప్పించాలని, లూమ్‌లు కొత్తవి ఇప్పించాలని సభలో సభ్యులు అధికారుల దృష్టికి తెచ్చారు. సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన చింత ఆనంద్‌కుమార్‌ను, అధికారులు విజయలక్ష్మి, లలితలను సంఘం ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సత్కరించారు. సంఘం అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తానని చింత ఆనంద్‌కుమార్ హామిచేశారు. ఈసందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గడీల గణేశము, చిలువేరి వెంకటేశం, పోల ప్రభు కుమార్, చిలువేరి రవికుమార్, చిలువరి రచన, చింత ఆదర్శ్, వెంకటాపూరం నగేష్, మునిపల్లి విశ్వనాథం, పాస్కంటి మల్లేశం, అంబటి విశ్వనాథం, మనోహర్, గుజ్జరి ఆంజనేయులు, నాని, సిద్దన్న, మేకల ఈరప్ప, రుమాండ్ల రాజు, కొంగరి ప్రభు, రజనీకాంత్, మధునాల, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

దుబ్బాకలో శ్రవణ్‌కుమార్‌రెడ్డి ప్లెక్సీల ఏర్పాటు..కాంగ్రెస్‌లో కలకలం

మిరుదొడ్డి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా గత ఉప ఎన్నికలలో పోటీచేసి ప్రస్తుత నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జిగా కొనసాగుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డితో పాటు పిసిసి ప్రధాన కార్యదర్శి పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి, అధికార ప్రతినిధి కత్తి కార్తీకలు టికెట్ ఆశిస్తున్నారు. దుబ్బాక ఉప ఎన్నికలు జరిగిన అనంతరం కాంగ్రెస్‌ఇంచార్జిగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ పార్టీ పిలుపు మేరకు చేపడుతున్న ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తున్నారు. ఇటీవల గత మూడు నెలలుగా నియోజకవర్గంలో వంద రోజుల పాటు పాదయాత్ర నిర్వహించి ప్రజలకు చేరువ య్యారు. కాంగ్రెస్ టికెట్ ఆశిస్తూ మరో నాయకురాలు కత్తి కార్తీక ఆరునెలలుగా దుబ్బాకలోనే మకాంవేసి తన అనుచరవర్గాన్ని ఏర్పాటు చేసుకొని నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. అలాగే బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చాతు ఆర్థిక సహాయం అందిస్తు వస్తున్నారు. నియోజకవర్గంలో

మండలంలో ఏర్పాటు చేసిన ప్లెక్సీలు

బీసీ సామాజిక వర్గానికి చెందిన గౌడ కులస్తుల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నంచేస్తూ పావులు కదుపుతున్నారు. గడిచిన సాధారణ ఎన్నికలలో పాటు ఉప ఎన్నికల్లో టికెట్ అశించి భంగపడిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పన్యాల శ్రవణ్‌కుమార్ రెడ్డి గత కొన్నేళ్లుగా నియోజకవర్గంకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవల భారత్ జోడో యాత్ర లో భాగంగా రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్ర చేగుంటకు వచ్చిన సందర్భంగా పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం తన అనుచర వర్గంతో కలిసి నియోజకవర్గంతో పర్యటిస్తూ వస్తున్నారు. అనూహ్యంగా నియోజకవర్గంలోని అయా మండల కేంద్రాల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తు న్నానని చెబుతూ మంగళవారం ప్లెక్సీల ఏర్పాటు తో కాంగ్రెస్ పార్టీలో కలకలం రేగింది. ప్రస్తుతం పార్టీ ఇంచార్జిగాఉన్న చెరుకు శ్రీనివాస్‌రడ్డెి, పిసిసి అధికార ప్రతినిధి కత్తి కార్తీకలను కాదని శ్రవణ్ కుమార్‌రెడ్డికి టికెట్ ఇస్తారని పార్టీ వర్గాల్లో ఇటు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. అంగ బలం అర్థబలం దండిగా ఉన్న సౌమ్యుడు, వైద్యు డైన పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి అనూహ్యంగా కాంగ్రెస్ అభ్యర్థిగా ముందుకు వస్తారని పార్టీ వర్గాల్లో చర్చనీచయాంశంగా మారింది. ఇప్పటి వరకు దుబ్బాక కాంగ్రెస్ మూడు ముక్కలాటగా ఉండగా ప్రస్తుతం శ్రవణ్‌కుమార్‌రెడ్డి ప్లెక్సీల ఏర్పాటుతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో కలకలం రేగుతుంది.

మాట్లాడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజిత

హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి : ప్రిన్సిపాల్ రజిత

జోగిపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న జోగిపేట ఎస్సీ బాలుర వసతిగృహం వార్డెన్, వాచ్‌మెన్‌లపై చర్యలు తీసుకోవాలని జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజిత కోరారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె హాస్టల్ విద్యార్థులతో కలిసి మాట్లాడుతూ హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కళాశాలలో చదువుకుంటూ పక్కనే ఉన్న ఎస్సీ హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులను, వార్డెన్ ఇబ్బందులు పెడుతున్నారని, స్కాలర్‌షిప్స్‌కు దరఖాస్తు చేయనివారికి భోజనం పెట్టనని విద్యార్థులను వెళ్లగొడుతున్నారని తెలిపారు. హాస్టల్ వార్డెన్, వాచ్‌మెన్‌ల వైఖరితో విద్యార్థులు కళాశాల నుంచి వెళ్లిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దంటూ హాస్టల్ వార్డెన్‌కు ఫోన్‌లో మాట్లాడితే ఆయన నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని అన్నారు. వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు.

అక్టోబర్ 8 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని మెదక్ మున్సిపల్ కమీషనర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులకు 21 వేల రూపాయల వేతనం ఇస్తున్నట్లుగా తెలంగాణ ఇవ్వాలన్నారు. మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ కార్డులను అందించాలని, ఆదివారం, పండుగ సెలవుల్లో 8 గంటల పనిదినాన్ని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ 8 వరకు సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెబాట పడతామని 13 డిమాండ్‌లతో మున్సిపల్ కార్మికులతో పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ మల్లయ్య, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎంపిపి

కొల్చారం, సెప్టెంబర్26 ప్రభాతవార్త : మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని కొల్చారం ఎంపిపి కోరబోయిన మంజుల కాశీనాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొల్చారంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి మంజుల కాశీనాథ్ మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రజినితో కలిసి మత్స్యకారులకు చేపపిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మంజుల కాశీనాథ్ మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామ పంచాయితీలకు 15 లక్షల చేప పిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. చెరువుల్లో చేప పిల్లలను పెంచి మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఉమా రాజాగౌడ్, ఎంపీటీసీ అరుణ కృష్ణాగౌడ్, ఉప సర్పంచి నింగోళ్ల చెన్నయ్య, మండల ప్రజా పరిషత్ సూపరింటిండెంట్ విఠల్ నాయక్, జూనియర్ అసిస్టెంట్ రాకేష్‌గౌడ్, గ్రామ కార్యదర్శి అంజయ్య, కాశీ, మత్స్యకారులు దొంకెన దుర్గయ్య, పార్థిగారి శేఖులు, మల్లయ్య, నెరెళ్ల వెంకటేశం, మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ మంజుల కాశీనాథ్

శివ్వంపేట ఎంపీడీవోగా భారతి

శివ్వంపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: ప్రతినిత్యం అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా సేవులు అందిస్తానని నూతనంగా నియామకమైన మండల అభివృద్ధి ఎన్.భారతి మంగళవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సకాలంలో అర్హులకు అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. తమ శాఖలో పని చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు అందిస్తూ సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటానని ఎంపీడీవో భారతి స్పష్టం చేశారు. సకాలంలో గ్రామాలకు వెళ్లని గ్రామ కార్యదర్శులపై తప్పకుండా చర్యలు తీసుకుంటానని ఆమె స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో పాటు స్థానిక ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ఆదేశాల ప్రకారం పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. గ్రామాల్లోని ప్రజలు ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైనా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటిండెంట్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహావిష్కరణ

చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే , కార్పోరేటర్లు

సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సండే మార్కెట్‌లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సొంత నిధులతో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఐలమ్మ జయంతి పర్వదినమైన మంగళవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. డివిజన్ పరిధిలో నూతనంగా నిర్మించిన వీరభద్ర సంఘం, ముదిరాజ్ సంఘం, నాయి బ్రాహ్మణ సంఘాల భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మహానీయుల చరిత్రను భావి తరా లకు తెలియపర్చాలన్న ఉద్దేశంతో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు బూరుగద్ద పుష్పనగేష్, సిందూ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య యాదవ్, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్ధివినాయుడికి పూజలు

సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: సదాశివపేట పట్టణంలోని ఈ కోవాలి వెంచర్‌లో కొలువుదీరిన పార్వతీ దేవి తనయుడు, ప్రథమ పూజలందుకునే వినాయకుడు భక్తులతో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లంబోదరుడిని దర్శించుకునేందుకు మండలంలోని ఆయా గ్రామాలతో పాటు సదాశివపేట పట్టణంలోని ఆయా వార్డులకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజ్ఞేశ్వరుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

విజ్ఞేశ్వరుడిని దర్శించుకున్న కార్పొరేటర్

సంగారెడ్డి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని రామచంద్రాపురంలోని భారతీ నగర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ నగర్, ఫెన్సింగ్ ఏరియాలో కొలువుదీరిన తొలిపూజలందుకునే పార్వతీ దేవి తనయుడు ఏకదంతుడిని కార్పొరేటర్ వి సింధూ ఆదర్శ్‌రెడ్డి మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ పాటి సత్యనారాయణ, నాయకులు దేవేందర్రచారి, నరేష్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరుతున్న బిఆర్ఎస్, బిజెపి నాయకులు

సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పుల్‌కల్‌లో బిఆర్ఎస్, బిజెపి 4, 12వ వార్డుల సభ్యులు, 3వ వార్డు మాజీ సభ్యులు, బుడగ జంగం నాయకులు గోపాల్‌లతో పాటు బిఆర్ఎస్ నాయకులు వడ్ల సత్తయ్య, వార్డు సభ్యులు మంగలి రాజు, మేతరి సరిత, ఈశ్వోజిపేట పార్వతమ్మ, మాజీ వార్డు సభ్యులు మంజుల, మేతరి శ్రీనివాస్, మంగలి గోవిందల్‌లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె విఠల్ ఆధ్వర్యంలో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఆయా పార్టీల నాయకులను దామోదర్ రాజనర్సింహా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



మాజీ ఉపముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వం గుర్తింపు : ఎమ్మెల్యే

జోగిపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:

తెలంగాణలో నూతన క్రీడావిధానంవల్ల గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులకు గుర్తింపు లభిస్తుందని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ అన్నారు.మంగళవారం జోగిపేటలోని ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి స్కూల్ ఫెడరేషన్ ఖోఖో పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో అందిస్తున్న పలు సౌకర్యాల వల్ల విద్యార్థులు చదువులోనేకాకుండా క్రీడల్లోనూ రాణిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు మంచి ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో విద్యార్థులకు ఉదయం నుంచి రాత్రి పడుకునే వరకు మొబైల్ ఫోన్లకు బాసిసలుగా మారుతున్నారని, దీనివల్ల శారీరక శ్రమలేక త్వరగా అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. క్రీడలవల్ల దేహధారుఢ్యంతోపాటు ఆరోగ్యంకూడా బాగుంటుం దన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పనకే పెద్దపీట వేశామని, రాబోయేరోజుల్లో క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. జోగిపేట పాఠశాల క్రీడామైదానం జిల్లా స్థాయి క్రీడలకు వేదికవటం తనకు సంతోషాన్ని కలిగిస్తుందని, ఈ మైదానాన్ని భవిష్యత్తులో మినిస్టేడియంగా తీర్చిదిద్దుకుదామని పేర్కొన్నారు. ఇకపోతే జోగిపేట క్రీడామైదానం నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయిస్తానని ఆయన అన్నారు. అనంతరం ఖోఖో పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ జి. మల్లయ్య, కమీషనర్ తిరుపతి, పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు మాణయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో ఆడుతున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: చాకలి ఐలమ్మ జయంతిని మంగళవారం జహీరాబాద్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, టిఎస్ ఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్, ఇఎస్ ఎస్‌సి సిడిసి చైర్మన్ నరోత్తం, రాష్ట్ర బేవరగేస్ కార్పోరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంస్ చైర్మన్ మల్యాపురం శివకుమార్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, ఎంపిపి అంజమ్మ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవిందర్, మాజీ అధ్యక్షులు ఎలిచెల్ నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవికుమార్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

పుల్కల్‌లో...

సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పుల్కల్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రవణ్‌కుమార్, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసచారి, సొసైటీ డైరెక్టర్ జిల్లా మహేష్ బాబు, పుల్కల్ ఎస్ఐ విజయ్‌కుమార్ మండల రజక సంఘం అధ్యక్షులు నర్సింలు, గ్రామ అధ్యక్షులు చాకలి పాండు, సభ్యులు భాగయ్య, రాములు, భాస్కర్, రాజు, శ్రీశైలం, ప్రభాకర్, శివప్రసాద్, యాదయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

కొల్చారం, సెప్టెంబర్26 ప్రభాతవార్త: భవాని యూత్ అసోసియేషన్ 10వ వార్షికోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని కొంగోడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందినవారికి సర్పంచి మంజుల సత్యనారాయణగౌడ్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుమంత్ కుమార్‌గౌడ్, సభ్యులు వేణుగోపాల్‌గౌడ్, అశోక్, నాగరాజు, వికాస్, నరేష్, నిఖిల్, సాయికుమార్, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు, నాగరాజు

నర్సాపూర్, సెప్టెంబర్ 26.ప్రభాతవార్త: ఆంధ

మున్సిపాలిటీ కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టండి

పత్యనాయక్‌ను కలుసుకుని ఆవేదన వ్యక్తం చేస్తున్న మున్సిపాలిటీ కార్మిక సంఘం ప్రతినిధులు, కార్మికులు

ఆమనగల్లు, సెప్టెంబర్26, ప్రభాతవార్త:

ఆమనగల్లు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల పనిదినాలలో కోతలు విధిస్తూ తీరని అన్యాయం చేస్తున్నారని పారిశుద్ధ్య కార్మిక, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ అన్నారు. ప్రతి నెలలో హాజరైన పనిదినాలలో ఒక్కొక్కరి అటెండెన్సు నుండి కనీసం 5రోజుల కోతలు విధిస్తూ జీతాలు చెల్లిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆమనగల్లు పట్టణ అధ్యక్షుడు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ మెంబర్, మాజీ ఎంపిటీసీ నేనావత్ పత్యనాయక్‌ను మంగళవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు కలుసుకుని తమకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి న్యాయం చేయాలని కార్మికులు వేడుకున్నారు. అన్యాయాన్ని నిలదీస్తే ఉద్యోగం నుండి తీసివేస్తామని బెదిరిస్తున్నారని వారు తెలిపారు. అసలే అంతంతమాత్రమే ఉండే జీతాలతో నెట్టుకొస్తున్న మాకు ప్రతినెలా పనిదినాల కోతలతో వేతనాలు తగ్గి ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నామని కార్మికులు తెలిపారు. అంతేకాకుండా పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చే అలవెన్సులు సబ్బులు, ఇతరత్రా సౌకర్యాలు ఇవ్వకుండా దోపిడి చేస్తున్నారని వారు తెలిపారు. ఈమేరకు పత్యనాయక్ ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో జంతుక సురేష్, జంతుక చిన్నా, వస్పుల సుధాకర్, శ్రీను, పట్టాభీ, జంగయ్య, మహేశ్, మల్లయ్య, చిట్టిబాబు, బాలమణి, అనసూయ, విజయ, జయమ్మ, మహేందర్, భారతమ్మ, సాలమ్మ, జంగమ్మ, గోవిందు, జంగమ్మ, రోశయ్య, గోపాల్ తదితరులు ఉన్నారు.

మైనార్టీ మండలఅధ్యక్షుడిగా హాజీమియా నియామకం

కోట్‌పల్లి మండల మైనార్టీ అధ్యక్షులుగా హాజీమియాకు నియమక పత్రాని అందజేస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

కోట్‌పల్లి,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:

కోట్‌పల్లి మండల్ మైనార్టీ ప్రెసిడెంట్‌గా రాంపూర్ గ్రామానికి చెందిన హాజీమియాను వికారాబాద్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మెతుకు అనంద్ సమక్షంలో మంగళవారం నాడు నియమించడం జరిగిందని కోట్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో గులాబి జెండా ఎగుర వేయడం ఖాయమని వారు పేర్కొన్నారు,ఈకార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్. రైతుబంధు అధ్యక్షుడు సత్యం. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఫయాజుద్దీన్.సర్పంచులు గొద్దలి మల్లయ్య, పాండురంగా రెడ్డి.ఉప సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి,దశరథ్‌గౌడ్, మోత్కుపల్లి మజీద్ సదర్ ముస్తాక్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ హుస్సేన్.మైనార్టీ నాయకులు మహబూబ్‌అలీ, మైబు పటేల్, రషీద్, యాకూబ్, మరియు మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకలి తీర్చే అన్నదానం గొప్పది

విద్యానగర్ కాలనీలో అన్నదానం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

ఆమనగల్లు, సెప్టెంబర్26, ప్రభాతవార్త:

ప్రతి మనిషి సేవా గుణం అలవర్చుకుంటే ఇతరుల కష్టాలను తీర్చడంలో అండగా ఉండవచ్చని విద్యానగర్ కాలనీ అసోషియేషన్ అధ్యక్షుడు, లయన్స్‌క్లబ్ పీఆర్ఓ ఎంఏ పాష అన్నారు. సేవలు సమాజాభివృద్ధికి దోహదపడుతాయని, అన్న దానం అన్నిటికంటే గొప్పదని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆమనగల్లు పట్టణంలోని విద్యానగర్ కాలనీలో జరుగుతున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండపం వద్ద అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని కాలనీవాసులు ఆర్టీఏ పెద్దయ్య, కానుగుల శేఖర్, రాఘవాచారి, వస్పుల శ్రీకాంత్, శివ, భరత్, చిరంజీవి, శ్రీకాంత్‌యాదవ్, మహేశ్‌యాదవ్, అరిఫ్, భాస్కర్‌లతో కలిసి పాష ప్రారంభించారు. అనంతరం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరైనారు. మధు, లింగం, చెన్నయ్య, కానుగుల రాములు, మల్లయ్య, దొరబాబు పాల్గొన్నారు. రాజేశ్, అల్లాజీ, గోవర్ధన్, పత్యనాయక్, లింగం, ఆయిళ్ళ శ్రీనివాస్, ఆయిళ్ళ మహేశ్‌గౌడ్, యాదయ్య, చెన్నారెడ్డి, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

కౌండిన్య గౌడ కుల సంక్షేమ సంఘం నూతన కమిటీ

మొయినాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :

రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండల్ సురంగల్ గ్రామ కౌండిన్య గౌడకుల సంక్షేమ సంఘ సభ్యులు మరియు 14 మంది లైసెన్సు దారులు ఏకగ్రీవంగా ఒకే కల్లు దుకాణము నడుపుటకు ఏకగ్రీవంగా తీర్మాణించడం జరిగింది, అదేవిధంగా గౌడ సంఘ నూతన కమిటిని ఏర్పాటుచేసి, సురంగల్ గ్రామ అధ్యక్షులుగా ఎల్లని అశోక్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎనుకున్నారు, ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పజెప్పిన గౌడ సంఘానికి ప్రత్యేకంగా దన్యవాదాలు, నేను నా యొక్క శక్తిమించి గౌడ్స్ యొక్క హక్కుల కోసం పోరాడుతానని హామి ఇచ్చారు, నూతన కమిటిలో ఉపాధ్యాక్షులు చేగురి మహేష్ గౌడ్, కార్యదర్శి కందికొండ శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి చేగురి విజయ్ గౌడ్, మరియు కార్యావర్గ సభ్యులుగా గౌండ్ల కృష్ణ గౌడ్, మొట్టుగారి లక్ష్మయ్య గౌడ్ ఎల్లని శ్రీకాంత్ గౌడ్, మద్దపురం దేవేందర్ గౌడ్, ఎల్లని సాయిరాం గౌడ్, మొట్టుగారి భానుప్రకాష్ గౌడ్, ఎల్లని సంజీవ గౌడ్, చింతలదిండి మహేష్ గౌడ్‌లను నూతన కమిటిగా ఎనుక్కున్నారు, ఈ కార్యాక్రమంలో గౌడ సంఘం సినియర్లు, ఎల్లని సూరెందర్ గౌడ్, గౌడ కుల పెద్దలు పాల్గొన్నారు.

మండలంలో అక్రమంగా వెలిసిన వెంచర్‌లతో రైతులకు ముప్పు

-మోద్దు నిద్రలో పంచాయతి అధికారులు
-ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోలేదు
కరెంట్ షాక్‌తో సురంగల్‌లో బర్రె మృతి
-ఇప్పటికి స్పందించని అధికారులు

కరెంట్ షాక్‌తో మృతి చెందిన బర్రె

మొయినాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :

మొయినాబాద్ మండలంలో ఎక్కడచూసిన ఇష్టారాజ్యాంగా అక్రమంగా వెంచర్‌లు వెలిసాయి, అక్రమ వెంచర్‌లలో ఇష్టానుసారంగా కరెంట్ స్తంభాలు వేసి గాలికి వదిలేసారు, పచ్చని పంట పోలాల్లో అక్రమంగా వెంచర్‌లు, నిర్మాణాలు చేస్తుంటే మోద్దు నిద్రలో అధికారులు ఉన్నారని, పచ్చని పంట పోలాల్లో అక్రమ లే అవుట్లు, వెలువడంతో రైతులు నిత్యం నరకయాతన పడుతున్నారు, వెంచర్‌లలో కరెంట్‌తీగలకు మైంటేనెన్స్‌లు లేవు, కరెంట్ తీగలు వ్రేలాడుతూ, ఉండడం, రైతులు ఎన్ని సార్లు పిర్యాదులు చేసినా ఎవరు పట్టించుకోలేదని రైతులు వాపోతున్నారు, సోమవారం మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో సోమ సోమ యాదయ్య అనే రైతు తన బ్రతుకుదెరువు కోసం లక్ష రూపాయలు పెట్టి కొత్త బర్రెను కొనుగోళ్ళు చేసారు, తెచ్చిన రెండు రోజులకు బర్రెలను మేస్తు వెంచర్‌లో కి వెళ్లి గడ్డి మేస్తుండగా కరెంట్ స్తంభానికి సపోర్ట్‌గా ఉన్న తీగ తగిలి షాక్ కోట్టి అక్కడికక్కడే మృతి చెందింది, తన బ్రతుకు దెరువు కోసం తెచ్చుకున్న బర్రె చనిపోవడంతో రైతు లబోదిభో అంటు గోడు వెల్ల బోసుకున్న ఇటు విద్యుత్ అధికారులు, ఇటు పశువైధ్య అధికారులు ఎవరు స్పందించ లేదన్నారు, రైతు సోమ యాదయ్య మాట్లాడుతూ పచ్చని పంట పోలాల్లో ఇష్టారాజ్యాంగ లే అవుట్లు చేసి, అక్రమంగా నిర్మాణాలు చేపడుతుంటే ఏ అధికారులు వచ్చి అపలేదని, పర్యావరణాన్ని రక్షించాలంటు, నిత్యం ప్రగల్భాలు పలికే మేధవులంతా నిద్ర పోయారా అంటు వాపోయారు, అధికారులు, మోద్దు నిద్రతోనే నా బ్రతుకుదెరువు కోసం తెచ్చుకున్న బర్రె చనిపోయిందని ఇప్పుడు నా బ్రతుకుదెరువు ఎలా నన్ను ఎవరు ఆదుకుంటారన్నారు, గ్రామంలోని రైతులు మాట్లాడుతూ మమ్మల్ని అదుకోనే వారు లేరని అధికారులు అక్రమ వెంచర్‌లతో, అక్రమ నిర్మాణాలతో నిత్యం గ్రామాల్లో శబ్ద కాలుష్యం, ఏర్పడి నిత్యం పశువుల కు నిద్రలేక పోవడం అర్ద రాత్రి ఫామ్‌హౌస్‌లో డీ.జె శబ్దాలకు పశువులు పలుగు తెంపుకోని పారిపోతున్నాయని విటిని వెంటనే అధికారులు ఆపకపోతే, జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామన్నారు, సోమ యాదయ్యను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రజల చైతన్యమూర్తి చాకలి ఐలమ్మ

అన్నోజిగూడలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజల చైతన్యమూర్తి చాకలి ఐలమ్మయని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో మంగళవారం చాకలి ఐలమ్మ 128 వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ స్ఫూర్తిదాత అయిన ఐలమ్మ ఆశయ సాధన కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు జి. బాలేశ్ కురుమ, కౌన్సిలర్లు నల్లవెల్లి లక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, నాయకులు జితేందర్ నాయక్, కేం. రెడ్డి, నర్సింహ, యంజాల శంకర్, నల్లవెల్లి మురళి, గోవింద్ నాయక్, రజక సంఘం ప్రతినిధులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

పెద్దేముల్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

నిజాం నిరంకుశత్వంపై పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని మంబాపూర్ బీఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షుడు గంగసారం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలోని చౌరాస్తాలో ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.శ్రావన్, యంపిటిసి యాలటి శ్రీనివాస్, రజక సంఘం ప్రతినిధి దత్తుకుమార్, వార్డు సభ్యులు కిరణ్, మోహిద్, సీనియర్ నాయకులు ముజీబ్, అనంతయ్య, రజక సంఘం సభ్యులు చందు, రాజు, నరేష్, గోపాల్, బస్వరాజ్, శేఖర్, నర్సిములు, వెంకటప్ప, బాలు తదితరులు పాల్గొన్నారు. పెద్దేముల్‌లో యంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు మలికార్జున్, మండల అధ్యక్షులు స్వామిదాసు, రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ యం డి.రియాజ్, మాజీ సర్పంచ్ గోపాల క్రిష్ణ, రజక సంఘం మండల అధ్యక్షులు సి.పాండు, నాయకులు రాము నాయక్, అన్వర్, గోపాల్ పాల్గొన్నారు

భక్తుల కొలహలం మధ్య నిమజ్జనానికి తరలిన గణనాధుడు

-యువకుల ఆట పాటలతో వినాయకుడి శోభాయాత్ర

కొడంగల్,సెప్టెంబర్ 26ప్రభాతవార్త

సకల విజ్ఞాలను తొలగించే ఏకదంత గణేశ్ మహారాజ్‌కీ బైబై అంటు .. నినాదాలతో యువకుల ఆటాపాట మహిళల కోలాటం మద్య గణనాధుడు నిమ్మజ్జనానికి తరలివెళ్ళాడు.వినాయక చౌవితిను పురస్కరించుకొని పట్టణంలోని సన్‌సిటీ కాలనీలో ప్రతిష్టించిన గణనాధుడు 9 రోజుల పాటు ప్రత్యేక పూజలందుకొని మంగళవారం సాయంత్రం నిమ్మజ్జనానికి తరలివెళ్ళాడు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఉత్సహంగా ఆటపాటలతో మహిళల కోలాటాలతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది.ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై వినాయకుడిని ఊరేగిస్తు నిమ్మజ్జనానికి తరలించారు.నిమ్మజ్జనానికి చివరి రోజు కావడంతో మున్సిపల్ వైస్‌చెర్మేన్ ఉషారాజేందర్ వినాయకుడిని దరి శ్నించుకొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు.

వినాయక మండపాల్లో అన్నదాన కార్యక్రమాలుః

కొడంగల్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కొలువుదీరిన వినాయక మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.కాగా మంగళవారం పట్టణంలోని

వినాయకుడి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

వివిధ ప్రాంతాల్లోని గణనాధులను మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్ తదితరులు దరి శ్నించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పట్టణంలోని తెలంగ్‌వాడీ నందీశ్వర్ ఆలయ వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రేపటి నుంచి మధ్యాహ్నభోజన కార్మికుల నిరవధిక సమ్మె

సీఐటీయు మండల కార్యదర్శి సబిత

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలనే డిమాండ్‌తో ఈనెల 28 నుంచి మధ్యాహ్నభోజన కార్మికులు నిరవధికసమ్మె చేపట్టనున్నారని మండల సీఐటీయు కార్యదర్శి ఎన్.సబిత పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని 20 పాఠశాలలో మంగళవారం ఆమె ప్రధానోపాధ్యాయులకు కార్మికుల సమ్మెకు సంబంధించిన నోటీసును అందజేశారు. సబిత, మద్యాహ్న భోజన కార్మికులతో కలిసి ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డిని కలిసి సమ్మె నోటీసు ఇచ్చారు. జీఓ 8 ప్రకారం వేతనాల పెండింగ్‌లో పెట్టడం సరికాదని కార్మికులు అప్పులు చేసి విద్యార్థులకు బోజనం అందిస్తున్నారని పేర్కొన్నారు. మధ్యాహ్నభోజన కార్మికులకు పీఎఫ్, ప్రమాధభీమా కల్పి ంచాలని, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్మికులు 28 నుంచి తలపెట్టిన నిరవధిక సమ్మెకు ప్రజాసంఘాలు మద్దతు ఇస్తున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో బోజన కార్మిక యూనియన్ సిఐటియు మండల అధ్యక్షురాలు ఎం.పుష్ప, కార్యదర్శి శ్రీను, ఉపాధ్యక్షురలు సునీత, సహాయకార్యదర్శి పద్మ, శివరాణి, అనసూర్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు

శంకర్‌పల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని గణేష్ నవరాత్రులు సందర్భంగా మంగళవారం నిర్వహించిన అన్నదానంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సాతా విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, 14వ వార్డు కౌన్సిలర్ శ్వేత పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అన్నదానానికి ముందు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. నగర పరిధిలోని పలువురు నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరొకరికి తీవ్రగాయాలు

శామీర్‌పేట, సెప్టెంబరు 26, ప్రభాతవార్త : అలియాబాద్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగ, మరొకరికి తీవ్రగాయాలు అయినట్లు శామీర్‌పేట పోలీసులు తెలిపారు. రోడ్డు పక్కన ఉ్న విద్యుత్‌పోల్‌కు బైక్ ఢీకొనటంతో ఈ ప్రమాదం జరిగింది. సోమవారం రాత్రి శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామ పరిధిలో ఈ సంఘటన జరిగింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం అలియాబాద్ గ్రామ పరిధిలోని సిక్యుఆర్ఎ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తున్న సివిల్ ఇంజనీర్ మోదుకూరు కృష్ణరంజిత్ (28) సోమవారం రాత్రి 10గంటల సమయంలో తాను నివాసం ఉంటున్న జగ్గంగూడ నుంచి అతని స్నేహితుని పల్సర్ బైక్ తన మరొక స్నేహితుడు వెంకటేశ్‌తో కలిసి భోజనం చేయటానికి అలియాబాద్ కమాన్ వద్దకు వచ్చి తిరిగి అదే బైక్‌పై జగ్గన్‌గూడకు వెళ్తుండగ కృష్ణ రంజిత్ బైక్ నడుపుతుండగ అతని స్నేహితుడు వెంకటేశ్ వెనకాల కూర్చునట్లు, అలియాబాద్ గ్రామ సమీపంలోని హెచ్‌బిఎల్ బస్‌స్టాప్ దాటిన కొద్ది దూరంలో హస్టల్ ముందు గల మలుపు వద్ద కృష్ణ రంజిత్ తాను నడుపుతున్న బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ ఫోల్‌ను ఢీకొట్టటంతో కృష్ణరంజిత్, వెనకాల కూర్చున్న వెంకటేశ్‌లు కింద పడగ, కృష్ణరంజిత్ తలకు బలమైన రక్తగాయాలు కావటంతో కృష్ణరంజిత్ అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వెనకాల కూర్చున వెంకటేశ్‌కు తీవ్రగాయాలు కావటంతో వెంటనే చికిత్స నిమిత్తం కొంపల్లిలోని శ్రీకర హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ మార్చూరికి పోలీసులు తరలించారు. మృతుని తల్లి రమాదేవి ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం చాకలి ఐలమ్మ

కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ మహిళా లోకానికి స్ఫూర్తిదాత అని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మంగళవారం మేడ్చల్ పట్టణంలోని జిల్లా గ్రంథాలయం వద్ద ఉన్న ఆమె విగ్రహానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరనారిని ఆదర్శంగా తీసుకుని సమాజ ఉద్ధరణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ పిఎసిఎస్ చైర్మన్ రణదీప్‌రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయనందరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, కౌన్సిలర్లు మహేష్, స్వామి, దేవ, గణేష్, రజక సంఘాల జెఏసి చైర్మన్ పంజగారి అంజనేయులు, నాయకులు రామస్వామి, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ నిర్మాణ పనుల పరిశీలన.....

మేడ్చల్‌కు విచ్చేసిన మంత్రి మల్లారెడ్డి స్థానిక జిల్లా గ్రంథాలయంలో జరుగుతున్న ఆదునీకరణ పనులను పర్యవేక్షించారు. పనులను వేగవంతం చేయాలని, నాణ్యతలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.

వినాయక మండపాల వద్ద పూజలు .....

మేడ్చల్ పట్టణంలో ఏర్పాటు చేసిని వివిద వినాయక మండపాల వద్ద మంత్రి వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ప్రజలంతా సుఖశాంతులతో ఉండే విదంగా చూడాలని ఈ సందర్భంగా గణనాథుడిని వేడుకున్నారు. 26ఎండిసి02ఃచాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల సమర్పించిన కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR
G.W.O.P.No.47 of 2023

Between:
Mr.Shaik Ismail Khan ...Petitioner
AND
All Concerned. ...Respondent
To
The All Concerned. ...Respondent

NOTICE

The above Petition filed by the Petitioner Mr.Shaik Ismail Khan S/o. Sardar Khan, R/o.Dooskal Village,Farooqnagar Mandal, Ranga Reddy District, U/s 7,8,9,10&29 of Minority and Guardianship Act of 1956 seeking permission fom the Hon'ble Court to sell the minors' property namely (1) **MOHAMMAD IBRAHIM** S/o Late. Md Rafi, Aged 14 years, No.(2) **MOHD FAIZUL RAHMAN,** S/o Late **MOHAMMED RAFI**, Aged 16 years for their welfare as mentioned in schedule of property. If anybody is having any claims, rights, title, interest over schedule of property, may appear before the Honourable District Judge, Ranga Reddy District, at L.B.Nagar, on **5-10-2023** at **10-30** a.m. either in person or through counsel duly instructed failing which the matter will bedecided in person or through counsel duly instructed failing which the matter will be decided in exparte by the Honourable Court.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of agricultural land total extent Ac.4-00gts., in Sy.No. 693/A1[Ac.2-00gts of Mohammad ibrahim share and Ac.2-00 gts of land Mohd Faizul Rahman Share] out of total extent of Ac.16-38Gts, Situated at Elkicherla Bhoothpur Mandal, Mahabubnagar District, and bounded by: **EAST:** Road, **WEST:** Sy.No.725, **NORTH:** Sy.No.692 & 688, **SOUTH:** Sy.No.694 & 724.

//By Order of the Hon'ble Court//
Sd/-**G.RAMESH KUMAR**, B.Com., LL.M.,
Advocate
Srinagar Colony, Shadnagar-509 216,
Cell: 8522884966.

భక్తి భావనకు కుల మతాలు అడ్డురావు

-బిఆర్ఎస్ సీనియర్ నాయకులు టి.రమేష్

వినాయకుడి మంటపం వద్ద ముస్తఫాను సన్మానిస్తున్న నిర్వహకులు

పెద్దేముల్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

భక్తి భావనకు కులమతాలకు అడ్డురావని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ తోపాజి రమేష్ అన్నారు. పెద్దేముల్ మండలం రుక్మాపూర్ గ్రామంలో వినాయకుడి మండపం వద్ద తాండూరు మార్కెట్ కమిటి డైరెక్టర్ కోకట్ ముస్తాఫా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.రమేష్ మాట్లాడుతూ భక్తి భావనకు కుల మతాలు అడ్డురావని, అందుకు ముస్లీం అయిన ముస్తఫా వినాయకుడి మంటపం వద్ద అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు. మతాలు వేరైన మానవత్వం ఒక్కటేనని ముస్తఫా నిరూపించాడని అన్నారు. కులం కన్న గుణం ముఖ్యమని, మతం కన్న మానవత్వం గొప్పదని అందుకు ఉదహరణగా ముస్తఫా ఆదర్శంగా నిలిచాడని అన్నారు. ముస్తఫాను ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

హరితహారం వల్ల మానవ మనుగడకు ఎంతో మేలు

విత్తన బంతులను వేస్తున్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట్,సెప్టెంబర్26,ప్రభాతవార్త ఃి

రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల అటవీ పరిసరప్రాంతాలలో విత్తన బంతులను విత్తుట కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్‌గౌడ్,చంద్రశేఖర్,గోపాల్ పాల్గొన్నారు.హరితహారం కార్యక్రమంను ప్రోత్సహించడంతో విత్తన బంతులకు శ్రీకారం చేయడం వలన ఎంతో అటవీ సంపద అభివృద్ధి చెంది మానవ మనుగడకు సహాయపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు జాన్ ప్రవీణ్‌కుమార్, మాసాని వెంకటయ్య,రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చేది కాంగ్రెస్ ఒక్కటే

ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త):

ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటనని ఆ పార్టీ జిల్లెడు చౌదరిగూడ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఆరు గ్యారంటి పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అదికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఈ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్, మైనారిటి సెల్ మండల అధ్యక్షుడు అజ్జుబాయి, అన్వర్, మసూద్, సలీం, దామోదర్, ఖలీల్ తదితరులు ఉన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

పారిశుద్య కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్, మహిళలు

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త):

తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామ సర్పంచ్ కమ్మరి భూపాలచారి అన్నారు. మంగళవారం గ్రామంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్య కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలోని ఆయా వార్డుల

జన సేవకుని దీవించిన జనం

-అప్పరెడ్డిగూడలో వీర్లపల్లికి ఘన స్వాగతం

అప్పరెడ్డిగూడ గ్రామంలో వీర్లపల్లి శంకర్‌కు పూల బోకే ఇస్తూ స్వాగతిస్తున్న మహిళలు తదితరులు

నందిగామ సెప్టెంబర్26,ప్రభాతవార్త :

భూమి కోసం,భక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్‌ను అప్పరెడ్డిగూడ గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.గ్రామంలోని మహిళలు మంగళహారతులతో ఆహ్వానిస్తూ పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు.పేద ప్రజల గుండేల్లో చిరకాలం పదిలంగా స్థానం సంపాదించుకుని జన హృదయ విజేతగా పెరుతెచ్చుకున్న శంకర్‌ను అట్టహాసంగా పండగ వాతావరణంలో ఊరేగించారు.ఈ వేడుకలో కాంగ్రెస్ నేతలు బాబర్ ఆలీఖాన్,చెందితిరుపతి రెడ్డి,చెన్నయ్య,పి.రఘు,మద్దూరి అశోక్ గౌడ్,కొమ్ము కృష్ణ,సీతారాం,అగీరు రవి కుమార్,వసుల బుచ్చయ్య, జంగ రజనీకాంత్ పలువురు సర్పంచ్‌లు,రాజకీయ ప్రముఖులు,రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మధురానగర్ వినాయకుడి వద్ద ప్రతిరోజు అన్నదానం

శంషాబాద్ సెప్టెంబర్26,ప్రభాతవార్త :

శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని మధురానగర్ స్ట్రీట్ నెంబర్ 15లో శ్రీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద నవరాత్రులు ముగిసే వరకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఈదుల నరసింహ గౌడ్,ముత్యాల వీరేశం తెలిపారు.వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన పూజ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ చేవెళ్ల కవిత ప్రసాద్ పాల్గొని పూజలు నిర్వహించారు.28వ తేదిన వినాయకుడి శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేయడం జరుగుతుందని అప్పటివరకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వట్టెల శ్రీరాములు యాదవ్, దండు గణేష్,జి.అశోక్ గౌడ్,నాగేశ్వరావు,కంది ప్రభాకర్ ,గుంటి రవి,కుమార్,శేఖర్ యాదవ్,కృష్ణ,ప్రకాష్ ,బల్వంత్ రెడ్డి, బసంత్ కుమార్,రాధాకృష్ణ, నాగరాజు,ధనరాజ్, సురేష్, ఆగమయ్య,దామోదర్ రెడ్డి,బుచ్చిరెడ్డి,మల్లేష్,పోలీసు రాజు, తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

యాచారం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

యాచారం మండల పరిధిలోని చిన్నతుండ్ల గ్రామానికి చెందిన పట్లూరి నరేందర్‌రెడ్డి, ఎడుటి నర్సింగ్‌రావు సాగర్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి పథక చెక్కులను బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సబిత, మాజీ సర్పంచ్ సత్యపాల్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రమేష్ ఆనంద్, ఎంపి నరసింహ, చంద్రమౌళి, దారకుమార్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నందివనపర్తిలో ముగ్గుల పోటీ, అన్నదాన కార్యక్రమాలు

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపిపి కొప్పు సుకన్య భాషా

యాచారం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ఓంకారేశ్వర యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ముస్లిం యువ నాయకుడు సాహెద్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపిపి కొప్పు సుకన్య భాష ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి దయ, కరుణా కటాక్షాలతో ప్రజలంతా ప్రశాంతంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని వచ్చే వినాయక చవితికి ప్రజలు కోరుకున్న మంచి ప్రభుత్వం రావాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజునాయక్, ఉపసర్పంచ్ గోవర్ధన్, వార్డు సభ్యులు నాగరాజు, దయాకర్, జోగిరెడ్డి, గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి పేదలకు వరం

బాధితుడికి చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి సెప్టెంబర్26,ప్రభాతవార్త : సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాలరాజుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 25వేల ఐదు వందల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వర లక్ష్మి,రాజేందర్ రెడ్డి,గౌతరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి,జంగయ్య ,వెంకటయ్య,రాఘవేందర్,శ్రీశైలం,శేఖర్,పాల్గొన్నారు.

ఇండ్ల నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

తలకొండపల్లి సెప్టెంబర్26,ప్రభాతవార్త : తలకొండపల్లి మండలంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూర్తి ఇండ్లు, అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా మంగళవారం పేద కుటుంబానికి చెందిన పెరుమాళ్ల నర్సింహ ఇంటి ఫినిషింగ్ కోసం సిమెంట్ ,తదితర సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య,మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఇమ్రాన్ ,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పద్మ విఠల్,తుమ్మ రమేష్,నాయకులు రామచంద్రయ్య, పాల్గొన్నారు.

నీటి సరఫరా సిబ్బంది నిర్లక్ష్యంతో బురదమయంగా మారుతున్న పార్కు

శంషాబాద్ సెప్టెంబర్26,ప్రభాతవార్త :

శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 15వ వార్డు ఎయిర్‌పోర్టు కాలనీలో ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన పార్కులో నీటి సరఫరా సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పార్కు మొత్తం బురదమయంగా తయారవుతుంది.ఎయిర్ పోర్టు కాలనీలో శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలో ఎక్కడ లేని విధంగా విశాలమైన పార్కు ఉన్నది.స్థానిక కౌన్సిలర్ అమృత సుధాకర్ రెడ్డి చొరవతో ఇక్కడ ప్రభుత్వం పలు ఏర్పాట్లు చేసింది.ప్రజల అవసరార్థం ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేశారు.పార్కు స్థలంలో కాలనీకి సరఫరా చేసే మంచినీటి ట్యాంకు కూడా ఉన్నది,ఈ ట్యాంకు ద్వారా దినం తప్పించి దినం మంచినీటి సరఫరా చేపడుతారు.మంచినీటి సరఫరా సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రతిరోజు ఉదయం పార్కుకు వచ్చే వాకర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మంచినీటీ ట్యాంకు నుండి ప్రతిరోజు గంటలు తరబడి నీరు వృధాగా పోతున్నది.ట్యాంకు నిండిన వెంటనే నీటి నిలిపి వేయకపోవడంతో బ్యాంకు ఓవర్ ఫ్లో అవుతున్నది.పార్కు మొత్తం నీరు నిలిచి బురదమయంగా మారుతున్నది.ఉదయం వచ్చి ఆరోగ్యం కోసం వాకిం గ్ చేసే వారికి ఈ బురద తీవ్ర ఆటంకంగా మారింది.కొందరు ఈ బురద నీటిలో జారీ పడిపోతున్నారు.హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మార్నింగ్ వాకర్స్ కోరుతున్నారు.నీటిని సరఫరా చేసే సిబ్బందికి తగిన చర్యలు తీసుకోవాలని మార్నింగ్ వాకర్స్ కోరుతు న్నారు.నీటిని సరఫరా చేసే సిబ్బందికి సరియైన సూచనలు ఇచ్చి నీరు వృధా కాకుండా చూడాలని వారు కోరుతున్నారు.పెద్ద ఎత్తున నీరు వృధాగా పోవడంతో పాటు గ్రౌండ్ మొత్తం బురదమయంగా మారి ఇబ్బందులకు గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పార్కులో నిలిచిన నీరు

చేప పిల్లలను తిరస్కరించిన మండల మత్స్యకారులు

తలకొండపల్లి సెప్టెంబర్26,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుంటే దానికి తుట్లు పొడుస్తున్న మధ్య దళారీలు,మత్స్యశాఖ అధికారులు మంగళవారం తలకొండపల్లి ,కడ్తాల్ మండలాల్లో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎంపిపితో కలిసి చేప పిల్లలను పంపిణీ చేశారు.దీంట్లో భాగంగానే తలకొండపల్లి మండలంలోని 15 గ్రామపంచాయతీ పరిధిలో చెరువులు కుంటల్లో దాదాపు 6 లక్షల 50 వేల చేప పిల్లలను పంపణీ చేసేందుకు సిద్ధం చేయగా తలకొండపల్లి, రాంపూర్,చంద్రధన ,అంతారం,ఎడవెల్లి మెదక్‌పల్లి, గట్టుఇప్పలపల్లి,వెంకటరావుపేట,మాదాయపల్లి,గ్రామాలకు చెందిన మత్స్యకారులు చేప పిల్లల నాణ్యత మరియు సైజు సరిగా లేకపోవడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.మండల కేంద్రంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎంపిపి నిర్మల సైతం నాణ్యతలేని చేప పిల్లలను తిరస్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....తలకొండపల్లి మండలంలోని చెరువులు కుంటలలో చేప పిల్లలను పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా అందజేస్తున్న చేప పిల్లల సైజు చిన్నగా ఉన్నాయని నాణ్యత లేకుండా ఇస్తున్న చేప పిల్లలు తమకు వద్దని అన్నారు.నాణ్యతలేని చేప పిల్లలను తీసుకోలేమన్నారు.ప్రభుత్వం 100శాతం రాయితీపై చేప పిల్లలు ఇస్తున్న కాంట్రాక్టర్ల దోపిడితో మత్స్యకారులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యశాఖ అధికారుల తప్పిదం వల్లే చేపల పిల్లల పంపిణీలో నాణ్యత ఉండడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మత్స్యకారులకు ఇచ్చే చేప పిల్లల పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయని పలువురు మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే పంపిణీ చేస్తున్న సమయంలో నాణ్యతని ఇస్తూ ప్రజాప్రతినిధులు లేని చోట నాణ్యతలేని చేప పిల్లలను పంపిణీ చేస్తున్నారు.ఈ విషయాన్ని ఇప్పటికైనా సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి మత్స్యకార సొసైటీలకు మరియు మత్స్యకారులకు నాణ్యమైన చేప పిల్లలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీల అధ్యక్షుడు లక్ష్మయ్య,వెంకటయ్య, రమేష్, యాదగిరి, యాదయ్య,శ్రీను,అర్జున్,శ్రీనివాసులు,తుమ్మల రామస్వామి,జనార్ధన్,మల్లేష్,శేఖర్,రవి,వెంకటేష్,శ్రీశైలం, శీను,రాములు,మండల మత్స్యకారులు,పాల్గొన్నారు.



,కోట్‌పల్లి మండల కేంద్రంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మండల నాయకులు

పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపిటి షఫీ ఉల్లా ఖాన్

చౌడాపూర్ మండలంలో ఐలమనమ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులు

ధారూర్ మండలంలో..

ధారూర్ సెప్టెంబర్26,ప్రభాతవార్త : ధారూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ 128 జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారి (ఇంచార్జీ ఎంపిడివో) షఫీ జిల్లా ఖాన్ ఐలమ్మ ఫోటో పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ,సీనియర్ అసిస్టెంట్,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

చౌడాపూర్ మండలంలో...

చౌడాపూర్ సెప్టెంబర్26,ప్రభాతవార్త : తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చౌడాపూర్ మండల కేంద్రంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో సాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం అభివృద్ధి కోసం,ఆమె చేసిన పోరాటాన్ని ,పోరాట తెగువను ఐలమ్మ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్త రంగారెడ్డి,తహసీల్దార్ ప్రభులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,యువజన సంఘాల నాయకులు వెంకటేష్ ,రాము లు,యాదయ్య, శ్రీనివాస్,నసీర్,కృష్ణయ్య,అశోక్ భీమయ్య, సలీమ్,నర్సింలు,అనంతరెడ్డి,నిల్వ నాయక్,వివిధ గ్రామాల నాయకులు,యువకులు పాల్గొన్నారు.

కోట్‌పల్లి, మండలంలో...

కోట్‌పల్లి,సెప్టెంబరు 26,ప్రభాతవార్త; వెట్టి చాకిరి విముక్తి భూస్వాములకు వ్యతిరేఖంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని కోట్‌పల్లి మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అమె చిత్ర పట్టానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క ల విజయలక్ష్మి, రజక సంఘం అధ్యక్షులు చాకలి రమేష్ రజక సంఘం సభ్యులు భాస్కర్, తమ్మల శ్రీనివాస్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రావిరాల ఆనంద్,తదితరులు పాల్గోన్నారు

కుల్కచర్ల మండలంలో...

కుల్కచర్ల సెప్టెంబర్26,ప్రభాతవార్త : కుల్కచర్ల మండల వ్యాప్తంగా చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.వికారాబాద్ జిల్లా కుల్కచర్ల యమండల కేంద్రంలో 128వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి సర్పంచ్ సౌమ్య,ఎంపిపి సత్యమ్మనివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి జిల్లా ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి,బొంరెడ్డిపల్లి సర్పంచ్ చాకలి అంజనేయులు,ఎంపిటిసి ఆనందం,మాజీ సర్పంచ్ చీపిరి బాలయ్య,సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్,జగదీశ్వరి,బిజేపి జిల్లా నాయకులు కాటన్‌పల్లి అంజిలయ్య,వెంకట్‌రాములు,కిరణ్,రజక సంఘం మండల మండల నాయకులు చాకలి రాములు, నీలకంఠ రజక సంఘం గ్రామ అధ్యక్షుడు మోత్కూరి లక్ష్మయ్య,ఉపాధ్యక్షులు కృష్ణయ్య,ప్రధాన కార్యదర్శి చాకలి వెంకటయ్య,కార్యదర్శులు మోత్కూరి భీమయ్య,బొంరెడ్డిపల్లి యాదయ్య,ఇప్పాయిపల్లి గ్రామ అధ్యక్షుడు చాకలి ఆంజనేయులు, బాలయ్య, టి.గోపాల్,చాకలి బీమయ్య, హన్మంతు, ఆంజనేయులు,చాకలి రాజు (డిష్),చాకలి తిరుపతి,చాకలి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు నివాళులు అర్పిస్తున్న సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి,ఎంపిపి సత్య హరిశ్చందర్,

ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

కొడంగల్,సెప్టెంబర్ 26ప్రభాతవార్త

వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది.జిల్లా కలెక్టర్,చెర్మేన్ ,జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వికారాబాద్,లయన్స్‌క్లబ్ ఆఫ్ కొడంగల్,కందూరి రాంరెడ్డి కంటి ఆసుపత్రి మహబుబ్‌నగర్ వారి సంయుక్త అద్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి వైద్యులు హరినాధ్‌నెహ్రూ అద్వర్యంలో నిర్వహించిన శిబిరంలో సుమారు 100 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు.అందులో కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించిన 35 మందికి కంటి శస్త్ర చికిత్సల నిమిత్తం మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించినట్లు లయన్స్‌క్లబ్ కార్యదర్శి దాసప్పయాదవ్,లోకూర్తి జయతీర్థాచారిలు తెలిపారు.అనంతరం రోగులకు లయన్స్‌క్లబ్ సభ్యులు పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్,మురారి వశిష్టలతో పాటు వైద్యులు సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిపి ప్రసంగాన్ని అడ్డుకోవడం తగదు

-బిజెపి జిల్లా అధ్యక్షులు బిఎన్‌ఆర్

కందుకూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ శ్రేనులు ఎంపిపి ని అవమానించడంఆక్షేపనీయమని బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కందుకూరు మండలంలో జరిగిన అధికారిక కార్యక్రమాల సందర్భంగా నిదుల సమీకరన విషయంలో చోటుచేసుకున్న వాదనల సందర్భంగాబిఆర్ఎస్ శ్రేనులకు, ఎంపిపి కి మద్య జరిగిన వాదనలు అర్ధరహితమని ఎంపిపి కేంద్రంనుండి వచ్చిన నిదుల విషయమై మాట్లాడితే బిఆర్ఎస్ శ్రేనులు గలాటా చేయడం ఎంపిపి ప్రసంగాన్ని అడ్డుకోవడం పెద్దల సమక్షంలోఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం సరైంది కాదని దీన్ని బిజెపి తపున తీవ్రంగా ఖండిస్తున్నామని నర్సింహ్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

పోరాడే తత్వాన్ని నేర్పిన వీరవనిత ఐలమ్మ

-తెలంగాణ వీరవనిత ఐలమ్మ విగ్రహావిష్కరణలో వీర్లపల్లి శంకర్



అప్పరెడ్డిగూడలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణలో వీర్లపల్లి శంకర్

నందిగామ సెప్టెంబర్26,ప్రభాతవార్త :

భూస్వాముల ,పెత్తందారుల,దోరల నిరంకుశపాలనపై పోరాటం చేసిన రైతాంగ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట పటిమ ప్రతి ఒక్కరికి ఆదర్శమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ కొనియాడారు. మంగళవారం వీరవనిత ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని నందిగామ మండలం అప్పరెడ్డిగూడ గ్రామంలో శ్రీ చైతన్య రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భూమికోసం ,భక్తికోసం వేటి చాకిరి విముకినత కోసం పోరాడిన ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంకు బండ్‌పై ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ ,బాలరాజు గౌడ్, చిల్కకూరి నర్సింలు,తీగాపూర్ ఆంజనేయులు,కావలి కృష్ణ,ధారూర్ సతీష్ పటేల్,బండి రాఘవేందర్,సి.రాజు ,శేఖర్,శివ,రాజలింగం,జ్ఞానేశ్వర్,మామిడిల్లి నవీన్ గౌడ్,ముత్యం రెడ్డి,సతీష్,ఎ.నర్సింహ్మా,ఎ.అనిల్ రెడ్డి,అశోక్,దేవగిరి, నవీన్,కింది బాయి యాదగిరి,అమీర్‌పేట యాదయ్య, నర్సింహ్మా, కృష్ణ, రామస్వామి,రాంచందర్,ప్రభాకర్ రెడ్డి,నవాజీ రెడ్డి,బుగ్గ శ్రావణ్,సత్యనారాయణ గౌడ్, మంకాల శ్రీశైలం,సాములయ్య,చిందం,నర్సింలు,తేజ అమృతమ్మ ,సత్తయ్య ,ఆయా గ్రామాల నుండి వచ్చిన రజకులు,రాజకీయ ప్రముఖులు, పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు అమలు చేయాలి

: సిఐటియు మండల కన్వీనర్ చందునాయక్

ఎమ్మార్సీ కార్యాలయంలో నమ్మె నోటీస్ అందజేస్తున్న మద్యాహ్న భోజన కార్మికులు

యాచారం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మద్యాహ్న భోజన కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వేతనాలను వెంటనే అమలు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ చందునాయక్ అన్నారు. ఈ నెల 28వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా మద్యాహ్న భోజనం వంటి బంద్ చేసి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఎంఈవో కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు పోరాటాల ఫలితంగా అన్ని బిల్లులు విడుదలైనప్పటికీ కార్మికుల బ్యాంకుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచినప్పటి నుండి నేటి వరకు అందుకు అనుగుణ ంగా బడ్జెట్ విడుదల చేయలేదన్నారు. కొత్త మెను కోసం రాగి జావ వండి పెట్టాలని అధికారులు ఒత్తిడి తీసుకురావడం సమంజసం కాదన్నారు. ఈ విషయంలో జిల్లా అధికారులకు సైతం ఎలాంటి స్పష్టత లేకపోయినా కొత్త మెను అమలు చేయాలని ఒత్తిడి తీసుకురావడం ఎంత వరకు సమంజసమన్నారు. పెండింగ్ బిల్లులు, గౌరవ వేతనం, ఏరియర్స్, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మద్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్, పద్మ, జగిని సువర్ణ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

తక్కలపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో విజయలక్ష్మి

మట్టిని సేకరిస్తున్న దృశ్యం

యాచారం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

యాచారం మండల పరిధిలోని తక్కలపల్లి గ్రామాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ రికార్డులను, పల్లె ప్రగతి అభివృద్ధి పనులను పరిశీలించారు. మేరీ మాఠీ - మేరీ దేశ్‌లో భాగంగా మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. గ్రామాలభివృద్ధికి ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఈసీ, కార్యదర్శులు పాల్గొన్నారు.

సుల్తాన్‌పల్లిలో చాకలి ఐలమ్మకు నివాళి

శంషాబాద్ సెప్టెంబర్26,ప్రభాతవార్త : వీర నారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సుల్తాన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు దండు ఇస్తారి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయుధాలు పట్టి పోరాటానికి ఊపరి పోసిన పోరాట యోధురాలు ఐలమ్మ అని ఆయన కొనియాడారు.ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికి ఆదర్శనీయమని అన్నారు.ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసు కోవాలని దండు ఇస్తారి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సంగీత సిద్ధేశ్వ ర్,మాజీ సర్పంచ్ యాటకారి సిద్ధేశ్వర్ ,మాజీ ఉప సర్పంచ్ మల్కరాజు,కృష్ణ,పంచాయతీ సభ్యులు మాలకృష్ణ,స్థానిక నాయకులు పాండురంగారెడ్డి,సుధాకర్ గౌడ్,పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రజక సంగం నాయకులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ఆశ వర్కర్ల సమ్మె శిబిరంలో ప్రసంగిస్తున్న పాపిశెట్టి రాము

కందుకూరులో కొనసాగుతున్న ఆశా, అంగన్‌వాడీ కార్మికుల నిరసనదీక్షలు

ఆమనగల్లు మండలంలో...

ఆమనగల్లు, సెప్టెంబర్26, ప్రభాతవార్త: ప్రజారోగ్య పరిరక్షణలో ఆశ వర్కర్ల పాత్ర ప్రశంసనీయమని ప్రజాసంఘాల జేఏసీ నేత, లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాము అన్నారు. ఆశ వర్కర్ల సమ్మెను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ఇచ్చిన మాట ప్రకారం వారి జీతాలను నెలకు రూ.18వేలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జాతీయ రహదారి అనుసంధానంగా ఏర్పాటు చేసుకుని చేపడుతున్న ఆశ వర్కర్ల సెమ్మె 2వరోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని మంగళవారం పాపిశెట్టి రాము సందర్శించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈసంధర్భంగా శిబిరాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర సంఘం ప్రతినిధులు సల్మా, బీబీ, అలివేలు, నిర్మల, అనిత, మంజుల, విజయ, స్వరూప, గౌరీ, సంతోష, వరలక